సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 04 | జూన్ 2024 పేజీలు 8

వన్య ప్రాణుల సంరక్షణా..

# నీజాడెక్కడా..?



- అడవిని వీడి గ్రామాల బాట పడుతున్న వన్య ప్రాణులు
- మృత్యువాత పడుతున్నా.. అటవీ అధికారుల చర్యలు శూన్యం
- దాహం తీర్చుకునేందుకే వన్యప్రాణులు గ్రామాల వైపా..?
- ముష్టపల్లిలో దుప్పుల మంద పై కుక్కల దాడి .. దుప్పి మృతి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అడవిని, అడవిలోని వన్య ప్రాణులను సంరక్షించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం అటవీ శాఖ. అడవి సంపదను కొల్లగొట్టకుండా కాపాడుతూ వన్యప్రాణుల సంరక్షించడమే ఈ శాఖ కర్తవ్యం. వన్య ప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టంతో పాటు నిధులు కేటాయించి ప్రత్యేక సిబ్బంది సైతం నియమితులయ్యారు. అడవిలోని పెద్దపులులు, జింకలు, దుప్పులు, ఎనబోతులు, ఎలుగుబంట్లు, చిరుతలు తదితర వాటిని వేటగాళ్ళ నుంచి సంరక్షించడంతో పాటు ప్రత్యేకంగా వేసవిలో ప్రత్యేక వసతులు కల్పించాల్సి ఉంటుంది. అటవిని అటవీ సంపదను కొల్లగొట్టే దుండగులపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు మిగతా 2లో



ముష్టపల్లి గ్రామంలో కుక్కల దాడిలో మృతి చెందిన దుప్పి



వన్యప్రాణుల కోసం ఏర్పాటు చేసిన సాసర్‌పిట్

# నేడే ప్రజా తీర్పు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల ప్రజాతీర్పు మరో కొన్ని గంటల్లో వెలువడనుంది. పోలింగ్ ముగిసి 22రోజులుగా నెలకొన్న ఉత్కంఠ నేటితో వీడనుంది. మిగతా 2లో





కౌంటింగ్ నిర్వహిస్తున్న (ఫైల్‌ఫోటో)

- మరికొన్ని గంటల్లో ఎన్నికల ఫలితాలు
- ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్న కౌంటింగ్ ప్రక్రియ మొదట
- మంత్రాలయం నియోజకవర్గ ఫలితాలు
- ఆఖరున పాణ్యం నియోజకవర్గ ఫలితాలు
- 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు..
- తర్వాత ఈవీఎంల లెక్కింపు
- మొత్తం 161 రౌండ్లలో వెలువడనున్న ఫలితాలు
- కౌంటింగ్‌కు 1,100 మంది సిబ్బంది
- జిల్లా అంతటా 144 సెక్షన్ అమలు
- కౌంటింగ్ కేంద్రం వద్ద 550 మంది నాలుగు అంచెల భద్రత



- ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం
- నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- ఆధిపత్యం ఎవరిది ?
- కూటమిదా ! వైకాపాదా!
- భద్రత కట్టుదిట్టం
- కీలకం కానున్న పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

# టిక్..టిక్..టిక్



7లో

పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్

కౌంటింగ్ ఏర్పాట్లు

# సర్వం సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్

- ప్రశాంతమైన వాతావరణంలో కౌంటింగ్‌కు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి
- ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడటంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి
- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన

2లో

# జిల్లాలో భారీ వర్షం

- 18 మండలాలలో అధికం -7 మండలాలలో అత్యల్పం
- అత్యధికంగా ఎమ్మిగనూరు మండలం 69.2 ఎం.ఎం నమోదు

**కర్నూల్, నగరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఇందులో మండలాలలో భారీ వర్షపాతం నమోదు కాగా 7మండలాలలో మాత్రం అత్యల్పంగా వర్షపాతంనమోదు అయింది. ఒక్క మండలంలో మాత్రం చిరు జల్లులు కురిశాయి. వాటిలో అత్యధికంగా ఎమ్మిగనూరు మండలంలో 69.2 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు కాగా కర్నూల్ అర్బన్ 67.4 ఎంఎం, కల్లూరు 65.6 ఎంఎం, హాలహర్వి 64.6 ఎంఎం, మిగతా 2లో



భారీ వర్షం కురుస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

సూర్య



# వన్యప్రాణుల సంరక్షణా..నీజాడెక్కడా..?

(మొదటి పేజి తరువాయి)

తీసుకోవాల్సి ఉంది. భగ భగ మండే సూర్యుడి తాపానికి మానవ జాతే విల విలలాడుతుంటే నోరుఎరగని అటవీ జీవాలు దాహంతో అడవులను వీడి గ్రామాల బాటపడుతూ మృత్యుపాలవుతున్నాయా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అడవిలో వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు సాసర్ పీట్లను ఏర్పాటు చేసి వాటిని నీటితో నింపాల్సి ఉంది. అటవీ శాఖ అధికారులు ఏమి చేస్తున్నారో తెలియదు కాని , ఒకవేళ సాసర్ పీట్లను నీటితో నింపి ఉంటే గ్రామాలవైపు వన్యప్రాణులు ఎందుకు వస్తున్నాయో అటవీ అధికారులు తేల్చాల్సి ఉంది. ఆత్మకూరు నల్లమల అటవీ డివిజన్ పరిధిలో పెద్దపులి, జింక, ఎనబోతు, దుప్పులు, అడవి పందులు లాంటి వన్యప్రాణులు వేటగాళ్ళ చేతుల్లో విలవిలాడు తూ మృత్యువాత పడుతుండడంతో వన్యప్రాణుల సంరక్షణా.. నీజాడెక్కడా అంటూ వన్యప్రాణుల ప్రియులు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అటవీ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడన్నంటూ అడవిలో ఏమి జరుగుతుందో కూడా తెలియకుండా అటవీ శాఖ అధికారులు జాగ్రత్తపడుతున్నారు. వన్యప్రాణులు ఎన్ని మృత్యు వాత పడుతున్నాయో తెలియదు కాని ఒకవేళ మృత్యువాత పడితే వాటిని దహనం చేయడం, లేదా పూడ్చడం లాంటి చర్యలను గుట్టుచప్పుడు కాకుండా కానిస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఒకవేళ మీడియాకు సమాచారం తెలిసి ప్రశ్నిస్తే అలాంటివి ఏమి లేదని, ఒక వేల ఉన్నా నిర్లక్ష్య సమాధానంతో దాటవేస్తు మీడియాను అనుమతించకుండా ఇష్టానుసారంగా వ్యహరిస్తు వన్యప్రాణుల సంరక్షణ గాలికొదిలేశారనే విమర్శలను వన్యప్రాణుల ప్రియులు గుప్పిస్తున్నారు. గతంలో ముసలిమడుగు గ్రామ సమీప అటవీప్రాంతంలో పెద్దపులి పిల్లలు తల్లికి దూరమైతే తల్లిని గాలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాత్రింబవళ్లు గస్తికాసినా ఫలితం లేకుండా పోయింది. మరో పెద్దపులి వేటగాళ్ల ఉచ్చుకు చిక్కితే ఎవ్వరికి తెలియకుండా రిస్క్యు ఆపరేషన్ చేసి పట్టుకున్నామని చికిత్సలు చేశామని ఆ పరిసరాలకు మీడియాను కూడా అనుమతించకపోవడం ఏమటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అలాగూ గత వారం రోజుల క్రితం ఆత్మకూరు మండలం ముష్టపల్లి గ్రామంలోకి రెండు దుప్పులు రావడంతో వీధి కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు తెలియజేయడంతో అక్కడికి చేరుకొని దుప్పిని తీసుకెళ్ళారు. అయితే దాని ఏమిచేశారో కూడా సమాచారం ఇవ్వని పరిస్థితి ఉంది. తిరిగి సోమవారం ముష్టపల్లి గ్రామంలోకి దుప్పుల మంద రావడంతో కుక్కలు దాడిలో ఒకటి మృతి చెందగా మరోకటి తీవ్రగాయాల పాలైంది. గ్రామంలోకి దుప్పులు రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లే మళ్లి దుప్పుల మంద గ్రామంలోకి వచ్చాయని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అడవిని , వన్యప్రాణులను కాపాడేందుకు ప్రత్యేకంగా బేష్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఉంచినా వేటగాళ్ల ఉచ్చులో వన్యప్రాణులు విల విలలాడుతున్నాయంటే అటవీ శాఖ అధికారులు పనితీరు ఏంటో అర్థమవుతుందని, వన్యప్రాణులను వేటాడిని వారిని పట్టకున్నా కేసులను నీరుకార్చడంతో పాటు అమాయకులపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. అడవులను, అడవిలోని జంతువు లను కాపాడాలని గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే అటవీ శాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణపై దృష్టిసారించాలని వన్యప్రాణుల ప్రియులు కోరుతున్నారు.

# ఎలక్షన్ కోడ్ అతిక్రమిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ మహేష్ కుమార్ హెచ్చరిక
- జూన్ 6వ తేదీ వరకు కోడ్.. కౌంటింగ్ తర్వాత విజయోత్సవ ర్యాలీలపై నిషేధం



మాట్లాడుతున్న ఎస్ఐ మహేష్ కుమార్

**పెద్దకడబూరు, మేజర్ న్యూస్:** ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరి ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినవారిపై అలాగే కోడ్ నిబంధనలను అతిక్రమించినవారిపై కఠిన చర్యలు తప్పవు అని పెద్దకడబూరు ఎస్ఐ మహేష్ కుమార్ హెచ్చరించారు. సోమ వారం ఆయన మాట్లాడారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో ఎన్నికల కోడ్ నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి ఎన్నికల కోడ్ నిబంధనలపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సమస్యాత్మకమైన గ్రామాలైన మురవని, దొడ్డిమేకల, కంపాడు, పెద్దకడబూరు, కల్లుకుంట, కమ్మలదిన్నె, చిన్నతుంబళం, జాలవాడి, చిన్నకడబూరు, బసలదొడ్డి తదితర గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఎన్నికల కోడ్, 144 సెక్షన్ అమలులో ఉన్నందున మంగళవారం రోజున (నాలుగో తేదీన) ఎన్నికల ఫలితాలు వెలువడనున్నందున ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచా కాల్పులు, గ్రామాలలో రోడ్లపై గుంపులు, గుంపులుగా సంచరించడం, హడావుడి చేయటం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం వంటివి చేయరాదని తెలిపారు. ఫలితాల అనంతరం ఆరో తేదీ వరకు కూడా ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని సూచించారు. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ప్రజలను, వివిధ పార్టీ నాయకులను కోరారు. ఈ కోడ్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేష్ కుమార్ హెచ్చరించారు.

# నేడే ప్రజాతీర్పు

(మొదటి పేజి తరువాయి)

మంగళవారం ఉదయం 8గంటల నుంచి సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు మొదలు కానుంది. మధ్యాహ్నం 12గంటల నుంచి 2గంటలలోపు ఫలితాలపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. కర్నూలు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు పాణ్యం నియోజకవర్గం, కర్నూలు పార్లమెంటు స్థానానికి సంబంధించిన అభ్యర్థుల భవితవ్యం తేలిపోనుంది. మంగళవారం ఎన్నికల ఫలితాలు వెలువనుండటంతో జిల్లా అంతటా సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఓట్ల ఫలితాల ఆందోళన పెరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం వెలువడనున్న ప్రజాతీర్పుపైనే అందరి దృష్టి నెలకొంది. కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీ ప్రాంగణంలోని మూడు బ్లాక్‌లో 8కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగనుంది. జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన, స్పెషల్అబ్జర్వర్ల సమక్షంలో కౌంటింగ్ ప్రక్రియకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. కౌంటింగ్ కేంద్రాల వద్ద దాదాపు నాలుగు అంచెల భద్రతను ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా అంతటా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సెక్షన్ 30పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నారు.

**ఫలితాలు వెలువడేది ఇలా:** జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు పాణ్యం నియోజకవర్గం, కర్నూలు పార్లమెంటు స్థానానికి సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ మంగళవారం జరుగనుంది. కౌంటింగ్ ఫలితాలు ఇలా వెలువడనున్నాయి. జిల్లాలోని 8నియోజకవర్గాలు, ఒక పార్లమెంటు స్థానానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 23,008 ఓట్లు, 15,70,002 ఓట్లు ఈవీఎంలలో నమోదయ్యాయి. దీంతో 15,93,088ఓట్లు పోల్ కాగా వాటిని లెక్కించనున్నారు. 8కేంద్రాల్లో ఒక్కో కేంద్రంలో 14టేబుల్స్ చొప్పున 112 టేబుల్స్‌లో ఓట్లు లెక్కించనున్నారు. ప్రతి టేబుల్ వద్ద ఒక ఏఆర్వో, ఒక అసిస్టెంట్, కౌంటింగ్ సూపర్‌వైజర్, అబ్జర్వర్ చొప్పున 1,100మంది విధులు నిర్వహించనున్నారు. మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించిన ఓట్లను 17రౌండ్లలో లెక్కించి ముందుగా ప్రకటిస్తారు. అలాగే కర్నూలు, పత్తికొండ, ఆదోని నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్లను 19 రౌండ్లలో లెక్కిస్తారు. ఈ నియోజకవర్గాల ఫలితాలు అటు ఇటుగా ప్రకటించే అవకాశం ఉంది. కోడుమూరు, ఎమ్మిగనూరు నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్లను 20రౌండ్లలో లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. ఆ తర్వాత ఆలూరు నియోజకవర్గానికి సంబం ధించిన ఓట్లను 21రౌండ్లలో లెక్కిస్తారు. చివరకు పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన ఓట్లను 26రౌండ్లలో లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు. దీంతో మొత్తం 161రౌండ్లలో ఫలితాలు వెలువడనున్నాయి. ఫలితాలు వెలువడిన అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు జిల్లా రిటర్నింగ్ అధికారి, స్పెషల్ అబ్జర్వర్ సమక్షంలో నియామకపత్రాలు అందజేయనున్నారు.



రాయలసీమ యూనివర్సీటీ కౌంటింగ్ కేంద్రం దృశ్యం

**గెలిచేదెవరో.. ఓడేదెవరో..!:** జిల్లా వ్యాప్తంగా కర్నూలు, కోడుమూరు, పత్తికొండ, ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయంతోపాటు పాణ్యం నియోజకవర్గానికి కర్నూలు పార్లమెంటు నుంచి ఎవరు గెలుస్తారు.. ఎవరు ఓడిపోతారు అన్నది మంగళవారం తేలనుంది. ఈ 8అసెంబ్లీ నియోజకవర్గాలు నుంచి పార్లమెంటు నుంచి ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం పార్టీల నుంచి అభ్యర్థులు బరిలో ఉన్నారు. అలాగే ఇతర పార్టీల నుంచి, స్వతంత్రులు పోటీ చేస్తున్నారు. ప్రధానంగా వైసీపీ, కూటమి అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. పలు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలే బరిలో నిలిచి తమ అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకుంటున్నారు. అయితే గెలుపు అదృష్టం ఎవరిని వరిస్తుందోనన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మధ్యాహ్నం 2గంటలలోపు కొందరి విజయావకాశాలు స్పష్టం కానున్నాయి. ఎగ్జిట్ పోల్స్ కొన్ని కూటమి వైపు మొగ్గు చూపగా, మరికొన్ని వైసీపీ వైపు మొగ్గుచూపాయి. దీంతో గందరగోళ పరిస్థితి నేపథ్యంలో ఫైనల్ ఫలితాల కోసం అభ్యర్థులు, ఆయా పార్టీల శ్రేణులు, జిల్లా ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈప్రజా తీర్పు నేటితో తేలిపోనుంది.



కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్ల దృశ్యం

# జిల్లాలో భారీ వర్షం

(మొదటి పేజి తరువాయి)

కర్నూల్ రూరల్ 51.2 ఎంఎం, ఆలూరు 47.4 ఎం ఎం, గూడూరు 45.6 ఎం ఎం, తుగ్గలి 44.6 ఎం ఎం, ఓర్వకల్లు 43.2 ఎంఎం, కోడుమూరు 43.2 ఎం ఎం, చిప్పగిరి 39.8 ఎంఎం, గోనెగండ్ల 34.2 ఎంఎం, మంత్రాలయం 30.8,మద్దికెర 37.0 ఎం ఎం, వెల్దుర్తి 23.4 ఎంఎం, నందవరం 21.8 ఎంఎం, దేవనకొండ 20.6ఎంఎం, ఆస్పరి మండలంలో 20.0 ఎం ఎం వర్షపాతం నమోదు అయ్యింది. అలాగే అత్యల్పంగా హొళగుంద 16.4 ఎం ఎం, కౌతాళం 16.2 ఎం ఎం, పత్తికొండ 15.4 ఎంఎం, ఆదోని 14.2 ఎంఎం, కృష్ణగిరి 13.8,సి .బెళగల్ 12.6 ఎంఎం, పెద్దకడుబుర్ మండలంలో 10.4 ఎంఎం నమోదు కాగా కోసిగి మండలంలో 8.4 ఎంఎం నమోదు అయ్యి చిరు జల్లులు మాత్రమే కురిశాయ్.

# కౌంటింగ్ ఏర్పాట్లకు సర్వం సిద్ధం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ప్రజల శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలుగకుండా కౌంటింగ్‌కు ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన పేర్కొన్నారు. సోమవారం రాయలసీమ యూనివర్సిటీలోని మీడియా సెంటర్‌లో కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంతల్‌తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెకటర్ మాట్లాడుతూ ప్రతి హాల్‌లో రౌండ్ అయిపోయిన తర్వాత కౌంటింగ్ హాల్ నుంచి వచ్చిన ఇన్ఫర్మేషన్ మీడియాకు తెలియజేయడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుకుండా ప్రశాంతమైన వాతావరణంలో కౌంటింగ్ చేయడానికి సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన అన్ని రకాలను చర్యలను ఎస్పీ తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న వాళ్లు ప్రభుత్వంలో ఉంటారని, ప్రశాంతతకు భంగం కలిగించకుండా ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తూ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడంలో అందరూ కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నేడు, రేపు ఎక్కడ లిక్కర్ అమ్మకాలు అనేవి లేకుండా పూర్తిస్థాయిలో నియంత్రణ ఉంటుందని, లిక్కర్‌తో పాటు లూజ్ ఫ్యూయల్, పెట్రోలు, డీజిల్ లాంటివి అమ్మే అవకాశం ఉండదని, రూల్స్‌ను అతిక్రమించి ఎవరైనా అమ్మితే కఠినమైన చర్యలు తీసకుంటామన్నారు. బాణసంచ కూడా అమ్మకుండా చర్యలు తీసుకున్నామని, డ్రోన్ ఫ్లయింగ్ వాటికి పర్మిషన్ లేదని తెలిపారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రతపరంగా తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 144సెక్షన్, సెక్షన్ 30 యాక్ట్ ఆఫ్ పోలీసు అమలులో ఉంటుందన్నారు. ట్రబుల్ మాంగర్స్ అందరిని ఐడెంటిఫై చేసి వారి మూమెంట్‌ను కూడా ట్రాక్ చేస్తున్నామన్నారు. గెలిచిన వారు ఎవరు కూడా ఫైర్ క్రాకర్స్, విక్టరీ మార్చ్ నిర్వహించేందుకు అనుమతులు లేవని తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల అధికారి జయమ్మ, బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు యువత భవితకు గొడ్డలిపెట్టు

**మంత్రాలయం మేజరున్యూస్:** మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు భారత దేశంలో మాదకద్రవ్యాల ఉత్పత్తి, వినియోగం రోజురోజుకూ అధికమౌతోంది. ఈస్థితి దేశంలో ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఒకప్పుడు పెద్దనగరాలకు మాత్రమే పరిమితమైప ఈచెడు సంస్కృతి ఈప్పుడు పల్లెటూళ్ళకు సైతం పాకడం బాధాకరం. దేశజనాభాలో 5 శాతం మందికి పైగా మత్తుమందుకు బానిసలు అవుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఈసంఖ్య కలవర పెడుతోంది. ప్రమాద ఘంటికలు మోగిస్తూ కలవలరపెడుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఈ పరిస్థితి ఇంకా విషమంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం మాదకద్రవ్యాలపై కంటితుడుపు చర్యల, దాడులతో సరిపెడు పెడుతున్నాయి. ప్రపంచంలోని కొన్ని అగ్రరాజ్యాలు మాదకద్రవ్యాలపై దాదాపు యుద్ధం చేసుంటే భారతదేశంలో మాత్రం కంటితుడుపు చర్యలుగా దాడులు నిర్వహించడం జరుగుతోంది. పట్టణాలకే పరిమితమైన మాదకద్రవ్యాలు నేడు పల్లెసీమలకు చేరుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

# రైతుల పాలిట శాపంగా నకిలీ విత్తనాలు



**కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్:** నకిలీ విత్తనాలు రైతుల పాలిట శాపంగా మారాయని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. కర్నూల్ నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో నకిలీ విత్తనాల ప్లాకార్ట్ పట్టుకుని మార్కెట్లోకి నకిలీ విత్తనాలు క్వింటాలలో వస్తుంటే అధికారులు పట్టుకునేది కిలోలలో ఉందని, ఉమ్మడి కర్నూలు జిల్లాలో పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలు అమ్మకాలు జరిపి పెద్ద ఎత్తున అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారని, నకిలీ విత్తనాల బెడద నుంచి రైతులను కాపాడాలని కోరారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై ఉక్కు పాదం మోపాలని నకిలీ విత్తనాల అసలు వ్యాపారులను పట్టుకుని భవిష్యత్తులో నకిలీ విత్తనాల వ్యాపారం జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేషమ్మ,, శంకరమ్మ, వెంకట లక్ష్మమ్మ, కర్రెమ్మ షబానా ముంతాజ్ ఖాదర్ జాకీర్ పాల్గొన్నారు.

# ఉత్సవాల సంబరాలపై పోలీసుల ఆంక్షలు

## - జూన్ 6 వరకు అనుమతులు లేవు
## - పట్టణ సీఐ రమేష్‌బాబు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జూన్ 4 నుండి ఆరవ తేదీ వరకు ఎలాంటి ఉత్సవాలు సంబరాలు చేసుకునేందుకు అనుమతులు లేవని పట్టణ సీఐ రమేష్ బాబు అన్నారు. సోమవారం పట్టణ ఎస్సై వెంకట్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందన్నారు. జూన్ 3 రాత్రి నుండి నాలుగు రాత్రి వరకు అన్ని హోటల్లు, లాడ్జిలు, రెస్టారెంట్లు మూసివేయాలన్నారు. ఇతర ప్రాంతాల కు చెందినవారు ఉండకూడదన్నారు. బాలసంచా కాల్చరాదన్నారు. పోలీసుల ఉత్తర్వులు పాటించకుండా ఎవరు ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వేలం పాటల్లో పేదలకు అవకాశం కల్పించండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** దేవాదాయ భూముల బహిరంగ వేలం పాటల్లో పేదలకు అవకాశం కల్పించాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల దేవాదాయ శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ రుద్రవరం మండలం ఎల్లావత్తుల గ్రామంలో గత 25 ఏళ్లుగా సాగులో ఉన్న పేదలను బలవంతంగా భూముల నుంచి ఖాళీ చేయించారని అన్నారు. తాము ప్రభుత్వం నిర్ణయించిన మేరకు కౌలు చెల్లిస్తామని చెప్పినా అధికారులు ప్రజలకు అవకాశం కల్పించలేదని అన్నారు. అదే విధంగా రుద్రవరం, బండిఆత్మకూరు, బేతంచెర్ల, నందికొట్కూరు, ఆత్మకూరు, కొత్తపల్లె మండలాల్లో ఆలయ భూములను పేదలు సాగు చేసుకుంటున్నారని అన్నారు. దేవాదాయ భూములు పేదలకు కౌలుకు ఇచ్చేలా అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుబ్బరాయుడు, రామచంద్రుడు, సుధాకర్‌రెడ్డి, శివరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

## సామాజిక చైతన్య శిక్షణ తరగతులను

# జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 28, 29వ తేదిలలో జరిగే సామాజిక చైతన్య శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు, కెవిపిఎస్ ఉపాధ్యక్షులు కడితోట దావీదులు పేర్కొన్నారు. సోమవారం సీఐటీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు మాట్లాడుతూ, ఏళ్ల తరబడి దళితులు ఆర్థిక, సామాజిక సమానత్వానికి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సామాజిక తరగతుల మధ్య ఐక్యత, చతైన్యం, పోరాటం మాత్రమే తిప్పి కొట్టగలమన్నారు. ఈనెల 28,29వ తేదిలలో ఆదోనిలో జరిగే సామాజిక చైతన్య శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ పట్టణ నాయకులు మల్లికార్జున, యువరాజు, మండల నాయకులు చక్రవర్తి, లక్ష్మన్న, తాయన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కౌంటింగ్...

## ఆళ్లగడ్డ విజేత ఎవరు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల లెక్కింపు నేడు జరగనుంది. అటు దేశ ప్రధాని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎవరు అనేది కొద్ది గంటల్లో తేలనుంది. ఇందులో భాగంగా ఆళ్లగడ్డలో విజేత ఎవరు అనేదానిపై ప్రజల్లో, ఆయా పార్టీల అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయన్న ధీమాతో వైకాపా అభ్యర్థి, ప్రస్తుత శాసనసభ్యులు గంగుల నాని ధీమాతో ఉండగా, ప్రభుత్వ వ్యతిరేకత, ప్రభుత్వ వైఫ ల్యాలు, తెదేపా భవిష్యత్తు గ్యారెంటీ తమను గెలిపిస్తాయని ధీమాతో టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ ఉన్నారు. ఎవరి లెక్కలు వారికి ఉన్నప్పటికీ తక్కువ మెజారిటీతోనే గెలుస్తామ ని ఇరు పార్టీల వారు అంచనాలు వేసుకుంటున్నారు.



# 40 మద్యం బాటిళ్లు పట్టివేత



పట్టుబడిన మద్యం బాటిళ్లు

**చాగలమర్రి,, మేజర్‌న్యూస్ :** 40 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎస్సై రమణయ్య సోమవారం తెలిపారు. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణంలోని చాగలమ్మ ఆలయం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మండలం లోని చక్రవర్తులపల్లె గ్రామానికి చెందిన నరసింహులును తనిఖీ చేయగా, అక్రమంగా తరలిస్తున్న 40 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు

# కోడి పందాలు ఆడుతున్న 10 మంది అరెస్ట్

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** కోడి పందాల స్థావరాలపై చాగలమర్రి పోలీసులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించారు. చాగలమర్రి ఎస్ఐ రమణయ్య ఆధ్వర్యంలో చాగలమర్రి నుండి నారయణపల్లె కు వెళ్లే రహదారిలో పొలాలలో కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారంతో సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో చాగలమర్రి కి చెందిన ఒకరు,ఆళ్ళగడ్డ కు చెందిన ఇద్దరిని,నంద్యాల,సిరివెళ్ల కు చెందిన ఒకొక్కరిని,మరియు కడప జిల్లా కు చెందిన మరో నలుగురు జూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.5600 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ శంకర్,సిబ్బంది శివకాంత్, శివారెడ్డి, బాలు,రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



పూజ నిర్వహించి వస్తున్న దృశ్యం

# అహోబిలంలో మాజీ మంత్రి అఖిలప్రియ పూజలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సోమవారం అహోబిలంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మల్యాలమ్మ, వరాహనరసింహస్వామి, ఎగువ అహోబిలంలోని స్వయంభు నరసింహ స్వామిలకు ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆమె వెంట కాంట్రాక్టర్ గిరి, ఆర్ల నాగ శ్రీనివాసులు, అహోబిలం టిడిపి నాయకులు ఎస్ ఎల్ రమణ, అంజి, వంశీ, నరేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

# అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## – ఎస్ఐ బిటి.వెంకటసుబ్బయ్య

**గడివేముల, మేజర్‌న్యూస్ :** ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గడివేముల గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గడివేముల ఎస్ఐ బి.టి. వెంకటసుబ్బయ్య తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్దకు అనుమతి లేని వ్యక్తులు, కౌంటింగ్ కేంద్రాల వద్ద బయట నిలవడానికి కూడా వెళ్ళకూడదన్నారు. నలుగురు లేక అంతకు మించి కలిసి బయట తిరుగకూడదు కనబడకూడద నానరు. మండల కేంద్రానికి గాని నియోజకవర్గ కేంద్రానికి గాని వెళ్ళరాదనీ, ఎటువంటి సంబరాలు చేసుకొనకూడదని టపాసులపై పూర్తి నిషేధం ఉందనీ అన్నారు. 144 సెక్షన్ మరియు పోలీస్ యాక్ట్‌లు అమలులో ఉంటాయి. ఆంక్షలు ఉల్లంఘించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గడివేముల ఎస్ఐ బి.టి. వెంకటసుబ్బయ్య హెచ్చరించారు.




పూజ నిర్వహించి వస్తున్న దృశ్యం

సూర్య

మంగళవారం | 04 జూన్ 2024

కౌంటింగ్ ప్రక్రియను

# విజయవంతంగా పూర్తి చేయండి

## సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్ అన్ని అదేశించారు. సోమవారం ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమీషన్ కార్యాలయం నుండి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోస్ట్ పోల్ సంఘటనలను దృష్టిలో ఉంచుకొని కౌంటింగ్ కేంద్రాల వద్ద అనుమతి లేకుండా ఎవ్వరూ ప్రవేశించకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రలోనికి అనుమతించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మెడికల్ టీమ్స్, అంబులెన్స్, త్రాగునీరు, నిరంతర విద్యుత్ బ్యాక్ అప్ ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు రౌండ్ల వారీగా డేటా





మొత్తాన్ని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ ను ఓపెన్ చేయడానికి కార్పెంటర్, ఎలక్ట్రీషియన్ ను అందుబాటు లో ఉంచుకోవాలన్నారు. అదే విధంగా సిబ్బందిని కౌంటింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు అవసరమైన బస్సులను నిర్దేశించిన సమయంలో కలెక్టరేట్ వద్ద ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ను అదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, పాణ్యం నియోజవర్గ అర్ఓ నారపురెడ్డి మౌర్య, కర్నూలు ఆర్ఓ భార్గవ తేజ, ఆదోని అర్ఓ శివ్ నారాయణ్ శర్మ, పత్తికొండ అర్ఓ రామలక్ష్మి, కోడుమూరు అర్ఓ శేషి రెడ్డి, ఎమ్మిగనూరు అర్ఓ చిరంజీవి, మంత్రాలయం అర్ఓ విశ్వనాథ్, ఆలూరు అర్ఓ రాము నాయక్, హౌసింగ్ పిడి సిద్దలింగమూర్తి, మెప్మా పిడి నాగశివలీల, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

# కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ, అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో ప్రభుత్వ నిబంధనుల పాటించాలని డీసీసీ కో-ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ అనంతరత్నం మాదిగ కౌంటింగ్ ఏజెంట్లకు సూచించారు. సోమవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కౌంటింగ్ ఏజెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ఏజెంట్లు ఎలాంటి అనుమానాలు వచ్చినా అధికారులకు తెలియజేయాలన్నారు. ఉదయం 6గంటలలోపు కౌంటింగ్ హాల్‌లోకి ఏజెంట్ ఐడీకార్డు, ఆధార్‌కార్డు, ఒక బుక్, పెన్ను తీసుకొని వెళ్లాలని, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనాలు అక్కడే ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి జిలానిబాష, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న, లాజరస్, షేక్‌ఖాజాహుసేన్, కౌంటింగ్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు పూర్తిస్థాయిలో సన్నద్ధం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కర్నూలు అసెంబ్లీ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సిబ్బంది అన్ని విధాలా సిద్ధంగా ఉండాలని 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ స్పష్టం చేశారు. సోమవారం కర్నూలు నగర పాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ ఛాంబర్‌లో ఆయన మంగళవారం ఆర్‌యూలో జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అధికారులు, సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. చెల్లిన, చెల్లని బ్యాలెట్ ఓట్లను జాగ్రత్తగా పరిశీలించి లెక్కింపు నిర్వహించాలన్నారు. అభ్యర్థులకు పోలైన ఓట్లను సంబంధిత పత్రాల్లో నమోదు చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా అంకెలను స్పష్టంగా పేర్కొనాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించమని, ఒకవేళ తెచ్చుకుంటే వాటిని పార్కింగ్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన డిపాజిట్ కౌంటర్లలో భద్రపరచాల్సి ఉంటుందన్నారు. ఈసమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మోహన్‌కుమార్, అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, మెప్మా పీడీ నాగశివలీల, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి భార్గవతేజ

# పకడ్బందీగా విధులు నిర్వహించాలి

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించకండి
- అడిషనల్ ఎస్పీలు నాగరాజు, నాగబాబు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసేలా పకడ్బందీగా విధులు నిర్వహించాలని జిల్లా అడిషనల్ ఎస్పీలు నాగరాజు, నాగబాబు ఆదేశించారు. బందోబస్తు విధుల్లో పాల్గొంటున్న పోలీసు అధికారులతో అడిషనల్ ఎస్పీలు సోమవారం పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా చిన్న అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించకండి అన్నారు. ఎవరికి అప్పగించిన విధులను వారు పక్కాగా నిర్వర్తించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, పరిసరాల్లో రిటర్నింగ్ అధికారులు అనుమతి పత్రాలు లేనిదే ఎవరిని అనుమతించవద్దన్నారు. ప్రతి ఒకరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి బాల్ పెన్, పెన్సిల్, ప్లెయిన్ పేపర్ మినహా ఏమీ



మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ

అనుమతించకుండా కౌంటంగ్ కేంద్రాల్లో పంపాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో 144సెక్షన్, 30పోలీసు యాక్టు అమలులో ఉంటాయన్నారు. జిల్లా కేంద్రంలో మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ బృందాలు, స్పెషల్ స్ట్రైకింగ్ బృందాలు అప్రమత్తంగా ఉంటూ తిరగాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే గట్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పలువురు డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేటి సాయంత్రం మాట్లాడాలి

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జగన్ మాట విని చంద్రబాబును దూషించిన దుర్మార్గులు వెల్లంపల్లి, కొడాలి, వల్లభనేని, అంబటి మంగళవారం సాయంత్రం 5గంటల తర్వాత మాట్లాడాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు సవాల్ విసిరారు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. మంత్రి పదవిపై వ్యామోహంతో దుర్మార్గుడైన సైకో జగన్ మెప్పు కోసం చంద్రబాబునాయుడును నోటికి వచ్చినట్లు తిట్టిన వారంతా ఫలితాలు వెలువడిన తర్వాత వారి నోరు మూతపడతాయన్నారు. గతంలో లాగే మాట్లాడితే ప్రజలు రాళ్ల వర్షం కురిపిస్తారన్నారు. పదవులు శాశ్వితం కాదన్న విషయాన్ని విస్మరించి అడ్డు, అదుపు లేకుండా మాట్లాడటం ఎంతమాత్రం మంచిది కాదన్నారు. ఎన్నికల లెక్కింపు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి అనుకూలంగా వస్తుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలన్నీ తీరుతాయన్నారు.

ఓట్ల లెక్కింపు సిబ్బందికి

# రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణ కోసం రెండో విడత ర్యాండమైజేషన్ ద్వారా 746మంది కౌంటింగ్ సిబ్బందిని ఆరు నియోజకవర్గాలను కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించడానికి ఎన్నికల కమిషన్ ద్వారా జిల్లాకు కేటాయించబడిన అబ్జర్వర్ల సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ సూచించిన త్రేక సాఫ్ట్‌వేర్ ద్వారా మే 24వ తేదీ కౌంటింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. సోమవారం రెండో విడత ర్యాండమైజేషన్ ద్వారా 120శాతం రిజర్వుతో కలిపి మొత్తం 746మంది కౌంటింగ్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఇందులో 221 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 278మంది అసిస్టెంట్లు, 247మంది మైక్రో అబ్జర్వర్లను ఆరు నియోజకవర్గాలను కేటాయించామని తెలిపారు. రెండో విడత



రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియపై సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

ర్యాండమైజేషన్ నియమించిన సిబ్బందికి కూడా వెంటనే కౌంటింగ్ శిక్షణ నిర్వహించామన్నారు. కౌంటింగ్ రోజు ఉదయం 5గంటలకు మూడో విడత ర్యాండమైజేషన్ నిర్వహించి ఏ టేబుల్‌లో కౌంటింగ్ తెలపడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి , ఆళ్ళగడ్డ-134 అసెంబ్లీ నియోజకవర్గానికి అన్నవి దినేష్‌కుమార్, శ్రీశైలం-135 అసెంబ్లీ నియోజకవర్గానికి భగవత్ కిషోర్ మిశ్రా, నందికొట్కూరు-136(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గానికి అభిజిత్ ముఖర్జీ, నంద్యాల-139 అసెంబ్లీ నియోజకవర్గానికి రాహుల్ సింగ్, బనగానపల్లె-140 అసెంబ్లీ నియోజకవర్గానికి డాక్టర్ వేద్ ప్రకాష్ మిశ్రా, డోన్-141 అసెంబ్లీ నియోజకవర్గానికి అమిత్‌కుమార్‌లు పాల్గొన్నారు.



విజయ సంకేతం చూపిస్తున్న బస్తిపాటు నాగరాజు

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తా

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** జాతీయ సర్వేలు ఎన్డీయే కూటమి గెలుస్తుందని తెలుపుడంతో కర్నూలు పార్లమెంటు టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు ఆనందంలో మునిగితేలుతూ విన్ సింబల్ చూపారు. కర్నూలు పార్లమెంటు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని ఆయన తెలిపారు. సోమవారం కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలోని తన నివాసంలో బస్తిపాటి నాగరాజు మాట్లాడారు. కర్నూలు జిల్లా వలసలకు మారుపేరుగా మారిందని, వాటి నివారణకు తమ వంతు కృషి చేస్తామన్నారు. గుండ్రేవులతోపాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణాలను చేపడతానని, సాగునీటి, తాగునీటి ఇబ్బందులను తొలగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, ప్రవీణ్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రమశిక్షణను అలవర్చుకోవాలి



క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తే క్రమశిక్షణ అలవడుతుందని ఆలిండియా యోగా సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావులు పేర్కొన్నారు. కేఎంసీ, డీఎస్ఏ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో జరుగుతున్న వేసవి హ్యాండ్ బాల్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం వారు పరిశీలించారు. అనంతరం క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. అనంతరం న్యాయవాది దాసెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు కొండెపోగు చిన్న సుంకన్న, వ్యాయామ ఉపాధ్యాయులు దౌలత్‌బాష, చాణిక్యదాస్, శేషఫణి పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** తనకు పార్టీ ఇచ్చిన గౌరవానికి పూర్తి న్యాయం చేస్తానని టీడీపీ కర్నూలు పార్లమెంటు కార్యనిర్వహక కార్యదర్శిగా ఎన్నికైన ఇ.రాందాస్‌గౌడ్ అన్నారు. జిల్లాలోని ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం గుండ్లకొండ గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు అయిన ఈ.రాందాస్‌గౌడ్ పార్టీకి చేసిన కృషిని గుర్తించడంతోపాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయనకు సోమవారం కర్నూలులోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నిక పత్రాన్ని అందించారు. అనంతరం రాందాస్‌గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గంలో టీడీపీ అభివృద్ధి కోసం అన్ని విధాల పాటుపడతానన్నారు. నేడు వెలువడే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ విజయదుందుభి మోగించడం ఖాయమన్నారు. మరోసారి చంద్రబాబు సీఎం అవుతారని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని బాగు చేసే సత్తా ఆయనకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ నాయకులు ఇ.రాంప్రతాప్‌గౌడ్ పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

# శిల్పా గెలుపొందాలని ఓంకారంలో పూజలు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీశైల నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని బండిఆత్మకూరు మండల మాజీ ఎంపిపీ దేసు వెంకటరామిరెడ్డి, వైసీపీ నాయకులు బాబురెడ్డి, ముంతల శేఖర్ తెలిపారు. శిల్పా గెలుపును ఆకాంక్షిస్తూ మండలంలోని ఓంకారం క్షేత్రంలో ఓంకార సిద్ధేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి 108 టెంకాయలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి శిల్పా చక్రపాణిరెడ్డి వల్లనే జరిగిందని, ఆయన మళ్ళీ అత్యధిక మెజారిటీతో గెలుపొంది మంత్రి పదవి పొందాలని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టబోతుందని నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి మళ్ళీ ఎంపీగా గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు చేస్తున్న సేవలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపిస్తాయని నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండి రైతులకు, ప్రజలకు బాసటగా నిలుస్తున్న చక్రపాణిరెడ్డి మళ్ళీ గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దీపురెడ్డి, సీమ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓంకారంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసీపీ నాయకులు

# బనగానపల్లెలో భారీ వర్షం



పొంగుతున్న వాగులు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె పట్టణం, పరిసర గ్రామాల్లో సోమవారం వేకువజాము నుండి భారీ వర్షం కురిసింది. గత కొంత కాలంగా సరైన వర్షపాతం నమోదు కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో భారీ వర్షం కురవడంతో వాగులు, వంకలు ఏకమయ్యాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. బనగానపల్లె పట్టణంలో కరెంటు ఆఫీసు, గ్రామ పంచాయితీ, అగ్నిమాపక కేంద్రం, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పరిసర ప్రాంతాలన్నీ జలమయం కావడం జరిగింది. ఏదిఏమైనా ముందస్తుగా వర్షాలు కురవడంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

# కఠిన చర్యలు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** నేడు ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా బనగానపల్లె పట్టణ, పరిసర ప్రాంతాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరూ వ్యవహరించినా సహించేది లేదని బనగానపల్లె సి.ఐ గంటా సుబ్బారావు తెలిపారు. సోమవారంనాడు బనగానపల్లె పట్టణంలోని తెలుగుపేట, ఎరుకలి పేట నందు కేంద్ర సాయుధ బలగాలచే ట్రైనింగ్ డి.ఎస్.పి ఆధ్వర్యంలో కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు దాడులకు, ప్రతి దాడులకు దిగినా అల్లర్లు సృష్టించినా ఉపేక్షించేది లేదన్నారు. ఎటువంటి విజయోత్సవ ర్యాలీని బహిరంగ సభలకు అనుమతి లేదని పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉందని ఎక్కడబడితే అక్కడ ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకూడదని బాణాసంచా లాంటివి కాల్చకూడదని వీటిని కాదని చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.



పట్టణంలో పర్యటిస్తున్న పోలీసు బలగాలు



స్వామి వారి పల్లకి సేవ దృశ్యం

### శ్రీ ఉమామహేశ్వరుల

# పల్లకిసేవ

**బనగానపల్లెరూరల్, న్యూస్ :** ఎర్రమల్ల కొండల్లో వెలిసిన శ్రీ యాగంటి ఉమామహేశ్వరుల స్వామి ఆలయంలో సోమవారం సాయంకాలం స్వామి వారు పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి ప్రదోశకాల పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ విగ్రహాలను పల్లకి నందు కూర్చొబెట్టి అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయం చుట్టూ స్వామి వారికి పల్లకీ సేవ నిర్వహించడం జరిగింది.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### – జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్‌ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం జీజీహెచ్‌లోని పలు వార్డులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ విభాగంలోని 20పడకలతో ఈ క్యాజువాలిటీ విభాగంలో మరమ్మతులను త్వరలో చేయనున్నట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర సమయంలో అందబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వెంకటేశ్వరరావు, వెంకటరమణ, సునిల్‌ప్రశాంత్, శివబాలనగాంజన్ పాల్గొన్నారు.



వార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

సూర్య


UGC NET / SET other competitive exams

# COMPUTER TERMINOLOGY

**Add-ons**

- An add-on (aka plug-in or extension) is a software application that runs within another program for the purpose of changing or enhancing the programs performance. Most web browsers support a variety of add-ons, with some of the more common being Adblock Plus, Google Translator, and Imagus.

**Apps**

- Short for application, an "app" is a program designed to operate within a mobile system. They can be considered "add-ons" for mobile devices like smart phones and tablets.

**Archives/Archiving**

- Archiving internet data refers to the collection of information, including files, visit numbers or website "hits," and media files. Individual websites and computers often have archives collected over the life of the site or the device. Larger organizations, such as the Internet Archive, collect data from across the internet to create an all encompassing database of internet activity and information.

**Blog**

- A blog is a website consisting of articles, or "posts," typically associated with a single person or organization. Blogs can address a wide range of topics from politics to food culture to the arts. They can be the work of a single author or a group of contributors.

**Broadband**

- A high speed internet connection is known as broadband. There are many different types of broadband, but the term is mostly used to distinguish fast connections to the much slower dial-up connections.

**Browser**

- A browser, or web browser, is a software application that allows users to access and browse the web. There are many different browsers available, each with their own design and features. Some of the most popular include Chrome, Firefox, and Internet Explorer.

**Cloud Computing**

- Cloud computing refers to the use of a network of remote servers hosted on the internet to store, manage, and process data. Cloud computing is an alternative to the established practice of storing and processing data on a dedicated server or computing machine.

**CSS**

- CSS is an acronym for Cascading Style Sheets. It is a computer language that tells HTML how a webpage should look (as opposed to what information is in it).

**Download**

- Downloading refers to copying data from one computer system to another via a computer network. In general, it refers to copying a file from a remote server onto a user's local machine. A download can be anything from a text file to a feature film.

**Ecommerce**

- Ecommerce refers to the buying and selling of items on the internet. Popular online retailers include Amazon, Etsy, and Ebay.

**Email**

- Email, sometimes written as "e-mail," refers to electronic messages sent between two or more parties. Email normally requires the use of an email service provider such as Gmail, Outlook, or Yahoo.

**Encryption and Authentication**

- Encryption and authentication helps ensure that data transmitted over the internet remains secure and protected from possible interception. Authentication ensures that both parties are legitimate, while encryption encodes the data in such a way that it can not be decoded by an unauthorized third party.



**Firewall**

- A firewall is a piece of software that blocks unwanted traffic a computer and intranet. Most modern computers come with a firewall already installed, and there are numerous third party firewall applications available online.

**Graymail**

- Graymail refers to unwanted email messages that do not otherwise meet the criteria of spam. Typically, graymail consists of emails from entities with whom the user has registered or signed up for regular email notifications. Graymail often includes newsletters, mailing lists and membership announcements, and forum updates.

**Hashtag**

- A hashtag (#) is used to label keywords or phrases in a tweet or other social media message. The use of the tag converts these keywords and phrases into active links to a dynamic feed which is updated in real time to list all recent post containing the chosen hashtag. Hashtags are searchable, making it easy for online users to find and monitor trending topics.

**HTML**

- HTML is and acronym for HyperText Markup Language. It is a kind of coding language used to design and create websites. HTML can be considered text-based building blocks, using different commands to tell a browser who to display its data.

**IP Address**

- An IP address is a unique number that identifies a piece of hardware on the Internet. Each computer has a unique IP address, and the IP address, like a phone number, contains information about the location of the computer on the internet.

**ISP**

- ISP is the commonly used acronym for Internet Service Provider, a company that delivers internet access to subscribing customers.

**JavaScript**

- Developed by Netscape, JavaScript is a computer programming language primarily used in the design and development of websites and their content. It is typically included as part of a larger HTML file, where it will be interpreted by the user's browser.

**Keywords**

- Keywords are words or phrases that describe the focus of webpages. They are part of SEO.

**LAMP**

- LAMP is the commonly used acronym for the four basic software technologies used to create a fully functional website: Linux (operating system), Apache (web server software), MySQL (database management system) and PHP (web scripting language). Sometimes, Perl or Python is indicated instead of PHP.

**Link**

- Links are typically pieces of text embedded in larger bodies of content which, when clicked, take the user to a different web page or website. As a general rule they are highlighted in blue and underlined. However, they can be any color and don't have to be underlined. Images can also serve as links to other pages or online destinations.

**Malware**

- Malware is software specifically designed to damage or disrupt a computer system. There are many different types of malware, but the most common are designed to access and collect sensitive data or to force access into a protected computer system.

**Meta Tag**

- A meta tag is an HTML tag that contains specific information about a web page. Meta tags typically contain an abbreviated description of the page's subject matter and other information. Meta tags are used by search engines to index web pages and filter online content, and do not appear in the user's browser display.

**Name Server**

- A fundamental part of the Domain Name System (DNS), a name server is used to translate a website's domain name into an IP address. Put simply, name servers convert human-readable addresses into computer-readable addresses. For example, when you type in www.whoishostingthis.com a request is sent to a name server, which returns the IP address of the site itself.

**Network Ports**

- A network port is a way of telling a computer what kind of process is being used. For example, port 80 is commonly used for HTML. Similarly, port 21 is used for FTP.

**Network Router**

- A network router connects two or more computers to an internet connection, allowing multiple users to access the internet and move data between connected computing devices.

**P2P**

- P2P stands for "peer-to-peer." A P2P network allows two or more computers to communicate directly without having to use a router or other centralized server.

**Phishing**

- Phishing refers to a type of online scam where criminals pose as representatives of legitimate businesses or organizations in order to obtain sensitive user information. Some of the more common phishing scams involve the imitation of popular websites (Facebook, Amazon, PayPal, etc) by slightly altering the spelling or structure of the original site's web address. When a user lands on the false site, either by accident or via an embedded link, they will find a page carefully constructed to resemble the authentic website destination. Users are then

# టిక్..టిక్..టిక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధమైంది. మరి కొద్ది నిముషాల్లో ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. అధికార ప్రతిపక్షాలకు కీలకంగా మారిన సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు ఆదిపత్యం ప్రదర్శించనున్నారో తేలిపోనుంది. రాష్ట్రంలో అధికారం కూటమిదా వైకాపాదా అన్నది వెల్లడవుతుంది. ఎన్నికల కౌంటింగ్‌కు భద్రతను కట్టుదిట్టం చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కీలకం కానున్నాయి. గత నెల 13న జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిన విషయం పాఠకులకు విధిత మే. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం పోస్టల్ బ్యాలెట్‌లో భద్రంగా ఉంది. ఎన్నికల కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. నంద్యాల పార్లమెంట్‌లోని నంద్యాల, ఆళ్ళగడ్డ, బనగానపల్లె, డోన్, నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గాలను నంద్యాల శివారులోని ఆర్‌జిఎం విద్యా సంస్థల్లో ఓట్ల లెక్కింపు జరుగనుంది. పాణ్యం నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కర్నూలులో జరపనున్నారు. ప్రధాన పార్టీలకు ఎన్నికలు కీలకం కావడంతో గెలుపు కోసం సర్వశక్తులను ఒడ్డాయి. వైకాపా ఒంటరిగా బరిలో దిగగా ప్రతిపక్ష తెలుగుదేశం కూటమితో ఎన్నికల బరిలోకి దిగిన విషయం పాఠకులకు విధితమే. కౌంటిం గ్‌కు ఎన్నికల అధికారులు విస్తృతమైన ఏర్పాట్లను చేశారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్లకు బ్రీత్ అనలైజింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపు ఓటములపై లెక్కలు వేసుకొని తలమునకలయ్యారు. దేశంలో తుది దశ ఎన్నికల తర్వాత ఎగ్జిట్ పోల్స్‌ను సర్వే సంస్థలు విడుదల చేసిన విషయం పాఠకులకు విధితమే. ఎగ్జిట్ పోల్స్ మిశ్రమ ఫలితాలను



మీడియా సెంటర్

అందించాయి. రాష్ట్రంలో కూటమిదే అధికారమని అధిక శాతం సర్వే సంస్థలు వెల్లడించాయి. అదే స్థాయిలో వైకాపాకు సర్వే సంస్థలు అధికారాన్ని కట్టబెట్టిన నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు రాజకీయ విశ్లేషకులు తలలు పట్టుకుంటున్నారు. నంద్యాల పార్లమెంట్‌లో మొదట ఫలితం శ్రీశైలం నియోజక వర్గం కాగా చివరగా పాణ్యం ఫలితం వెల్లడి కానుంది. అసెంబ్లీ, పార్లమెంట్‌కు వేర్వేరుగా ప్రతి రౌండ్‌కు 14 టేబుల్స్‌ను ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపుకు నాలుగు టేబుల్స్‌ను ఏర్పాటు చేశారు. ఎన్నికల కౌంటింగ్‌ను ప్రశాంతంగా ముగించేందుకు అధికార యంత్రాంగం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేసింది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును 8 గంటలకు ప్రారంభం కానుంది. 8.30 గంటల నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో పాల్గొనే సిబ్బందికి రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. మొత్తం 746 మంది కౌంటింగ్ సిబ్బందిని ఆరు నియోజకవర్గాలకు కేటాయించా



ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్లు వెళ్ళేందుకు ఏర్పాట్లు

రు. 221 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 278 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 246 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. కౌంటింగ్ అబ్జర్వర్లు జిల్లాకు రెండు రోజుల క్రితమే చేరుకున్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక అబ్జర్వర్‌ను నియమించారు. మంగళవారం ఉదయం 5 గంటలకు మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి కౌంటింగ్‌ను ఏ టేబుల్‌లో నిర్వహించాలో తెలపనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో పాటించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు ప్రకటించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సర్వీస్ ఓటర్ల ఈటిపిబిఎస్ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను మంగళవారం ఉదయం 5 గంటలకు ఆర్‌జిఎంలోని ఓట్ల లెక్కింపు కేంద్రానికి తరలించనున్నారు. కౌంటింగ్ ఏజెంట్లు మొబైల్ ఫోన్లు, క్యాలిక్లేటర్లను అనుమతి ఉండదు.




# ఇంటర్మీడియట్ తర్వాత విద్యావకాశాలు

# నియమ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలి

## – ఎన్నికల సాధారణ పరిశీలకులు జాఫర్, మీర్‌తారిఖ్‌అలీ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నేడు జరుగనున్న కౌంటింగ్‌లో ఎన్నికల నియమ నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు జాఫర్, మీర్‌తారిఖ్‌అలీ మైక్రో అబ్జర్వర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సాధారణ ఎన్నికలు–2024 కౌంటింగ్ నిర్వహణపై జనరల్ అబ్జరర్స్ సమక్షంలో మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాఫర్, మీర్‌తారిఖ్‌అలీ మాట్లాడుతూ కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియంలో ఎటువంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా ఉండేందుకు మైక్రో అబ్జర్వర్స్‌గా గెజిటెడ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఒకేసారి అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో జనరల్ అబ్జర్వర్ ఉండటం సాధ్యం కాదని, వారి ప్రతినిధిగా మైక్రో అబ్జర్వర్స్‌ను నియకమించడం జరిగిందన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల కమీషన్/ జిల్లా ఎన్నికల అధికారి ద్వారా అందజేసిన మెటీరియల్ చదివి అవగాహన కల్పించుకోవాలన్నారు. ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రాల్లో జరుగుతున్న కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా జనరల్ అబ్జర్వర్స్ దృష్టికి తీసుకవస్తూ ఇబ్బంది లేకుండా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది నమోదు చేసుకుంటున్న వివరాలను పరిశీలిస్తూ మీరు కూడా నోట్ చేసుకుంటూ సదరు వివరాలను క్రాస్ చెక్‌చేసుకుంటూ ఉండాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన మాట్లాడుతూ జూన్ 2న కౌంటింగ్ అసిస్టెంట్స్, సూపర్‌వైజర్స్, మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్ చేసి వారిని నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగిందన్నారు. అందులో ఈవీఎం టేబుల్స్‌కు ఒక మైక్రో అబ్జర్వర్, పోస్టల్ బ్యాలెట్ టేబుల్‌పై ఒక మైక్రో అబ్జర్వర్‌తోపాటు మిగతా టేబుల్‌పై జనరల్ అబ్జర్వర్స్ ప్రతినిధులు కొంతమంది మైక్రో అబ్జర్వర్స్ ఉంటారన్నారు. అనంతరం ఈవీఎం కౌంటింగ్, మైక్రో అబ్జర్వర్స్ విధులపు ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి సిద్ధలింగమూర్తి, పోస్టల్ బ్యాలెట్‌పై నోడల్ అధికారి సోమశేఖర్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డీఆర్వో మధుసూదన్‌రావు, ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారులు సోమశేఖర్‌రెడ్డి, మారుతిప్రసాద్, సిద్ధలింగమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాధారణ పరిశీలకులు జాఫర్

# నేడే ఓట్ల లెక్కింపు

## – 14టేబుళ్లు, 19 రౌండ్లు

## – 258 పోలింగ్ స్టేషన్లు, 2,74,465 మంది ఓటర్లు






**కర్నూలు నగరర్స్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు ఒక పార్లమెంటు స్థానానికి గత నెల 13వతేదీన పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా పోలింగ్ జరిగింది. మంగళవారం ఓట్ల లెక్కింపుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. లెక్కింపు దగ్గర ఎటువంటి సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ నియోజకవర్గంలో 2,74,465మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 1,32,769మంది కాగా మహిళలు 1,41,65మంది, 31మంది ఇతరులు ఉన్నారు. అంతమంది ఓటర్లకు గాను 258పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఈ నెల 13వతేదీన జరిగిన పోలింగ్‌లో 1, 74,493మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారిలో పురుషులు 88,715మంది, మహిళలు 86,250మంది, ఇతరులు 8మంది ఉన్నారు. ఈవీఎంను రాయలసీమ యూనివర్సిటీలో భద్రపరిచారు. ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేసినట్లు 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర కమిషనర్ భార్గవతేజ తెలిపారు. ఈ కౌంటింగ్‌లో 14టేబుళ్లు, 19రౌండ్లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుంది. చివరి రౌండ్‌లో కాస్త తక్కువగా ఉంటాయి. ఇందులో ఒక ఈవీఎం లెక్కింపు పూర్తయిన తర్వాత మరొక ఈవీఎంను తీసుకుంటారు. వీలైనంత త్వరగా ఖచ్చితంగా ఫలితాలను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగింది. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేసి పాస్‌లు లేసి సిబ్బందిని గుర్తించి కేంద్రాల పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# క్రీడాకారులకు అన్ని రకాల సహకారాలు అందిస్తాం

## – మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** క్రీడాకారులకు అన్ని రకాలుగా సహకరాలు అందిస్తామని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. సోమవారం నగరంలోని టీజీ వెంకటేస్ నివాసంలో టీజీబీ,టీజీబీ స్పోర్ట్స్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులకు తైక్వాండో కలర్ బెల్టులు, పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని తల్లిదండ్రులు భావించి క్రీడల పట్ల తమ పిల్లలను ప్రోత్సహిస్తున్నారని, వారికి తమ అకాడమీ తరపున శిక్షణ ఇస్తున్నటు తెలిపారు. ఈ అకాడమీలో శిక్షణపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకుడు నాగరాజ్, అరుణ్, ప్రతీష్, సూర్య, భార్గవ్, మల్లేష్, విశ్వాస్, శ్రీలలిత, అఖిల్, సాయి, హరిక్రిష్ణ, శివమణి, శివశంకర్, మధుసూధన్ పాల్గొన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న టీజీ వెంకటేష్

## రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో

# 8న సంస్కృతం పరీక్ష

సూర్య ఎఫెక్ట్

### నిర్ణయించిన యూనివర్సిటీ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో మే నెలలో డిగ్రీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. మే 18న మొదటి సంవత్సరం డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్షల్లో భాగంగా సంస్కృతం హిందీ పరీక్షలను నిర్వహించడం జరిగింది. సంస్కృతం పరీక్షల్లో ప్రశ్నాపత్రంలో ప్రస్తుత సిలబస్ ను కాదని పాత సిలబస్ లో ప్రశ్నాపత్రాన్ని ఇవ్వడం మరల అది కాదనిమరో ప్రశ్నపత్రం మరలా అది కాదు అని మరో ప్రశ్న పత్రాన్ని విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. మూడు ప్రశ్నపత్రాలు ఒకటే సబ్జెక్టుకు సంబంధించి ఇవ్వడంతో విద్యార్థులు డీలా పడడం జవాబులు రాసేం దుకు సమయం లేకపోవడంతో నిరాశ పడ్డారు. విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యను తెలియజేస్తూ సూర్య దినపత్రికలో మే 19న కథనం ప్రచురించడం జరిగింది. దీనిపై కథనాలు రావడంతో యూనివర్సిటీ అధికారులు తిరిగి సంస్కృతం పరీక్షను జూన్ 8న 9 నుండి 12 గంటల వరకు నిర్వహించాల ని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆవేశాలు జారీ చేయడం జరిగింది. దీంతో విద్యార్థు లు యూనివర్సిటీ మరల పరీక్షను నిర్వహిం చాలన్న నిర్ణయం తీసుకోవడంపై హర్షల్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


సూర్య

యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం

సూర్య పత్రికలో ప్రచురితమైన కథనం

## పర్యావరణ హితం..

# కావాలి మన అభిమతం..

## నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** "దేశంలో అభివృద్ధి పెరిగే కొద్దీ పుడమి తల్లికి పురిటి నొప్పులు తప్పడం లేదు. ఒక వైపు పెరుగుతున్న జనాభా, వారి విలాస భరిత జీవన పయనంలో అవసరాలు కోసం క్రమశిక్షణ కోల్పోయి ఇష్టానుసారంగా ప్రకృతిని పాడు చేయడంతో నింగి, నెల, గాలి కలుషితమవుతున్నాయి. ఇందుకు నేడు భూతాపమే నిదర్శనం. ఆధునీకత ఎక్కువ అయ్యే కొద్దీ మనుషుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతోంది. ఒక వైపు ప్లాస్టిక్ వ్యర్థాలు, మరో వైపు మందుల తయారీతో పాటు చెట్లను నరకడం. ఏసీల విపరీత వాడకంతో వాతావరణ కాలుష్యం రెట్టింపు అవుతోంది. వీటన్నింటి పరిణామాలతో భూతాపం రోజురోజుకు పెరిగి వర్షాలు కురవకపోవడం జరుగుతోంది. అలాగే ఉన్నట్లుండి విపత్తులు చోటు చేసుకోవడంతో భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ పరిధిలో పుడమితల్లిని కాపాడుకునేందుకు కృషి చేయాలి."

ఇందుకు సంబంధించి ప్రపంచవ్యాప్త ఉద్యమం ఊపు అందుకుంది. ఏటా జూన్ 5 వ తేదీ ప్రపంచ పర్యావరణదినోత్సవం సందర్భంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి అనుబందంగా ఇంటర్ ప్యానల్ ఇన్ కేమేట్ చెంజ్ (ఐపీసీసీ) పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించింది. అందులో భాగంగా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు చైతన్యం చేసేందుకు పొల్యూషన్ బోర్డు, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, అటవీ, విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఈ నెల 5 నుంచి 18 వరకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనంది. పాఠశాలల్లో విద్యార్థులు SMC మరియు స్థానిక ప్రజలను సమన్వయ పరచుకొని క్రింద కనపరిచిన కార్యక్రమాలు జయప్రదం చేయవలసినదిగా కర్నూలు జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను MEOs qT Dy.EOలను సంబంధిత లైన్ managment అధికారులను డిఈఓ కోరారు.

**షెడ్యుల్ వివరాలు:**

**5వ తేదీ:** ప్లాస్టిక్ ను ఉపయోగించకూడదని చెప్పే కార్యక్రమం

**12 వ తేదీ:** నీరు సంరక్షణ, వర్షపు నీటి నిలువ, నీరు స్వచ్ఛత అవగాహన కార్యక్రమం

**13 వ తేదీ:** విద్యత్ ఆదా చేయడం, విద్యుత్ శాఖాధికారులతో కార్యక్రమం

**14 వ తేదీ:** పరిసరాల శుభ్యత, వ్యర్థాలను వేరు చేయడం, కంపోస్టు తయారు చేయడం తదితర అంశాలపై పంచాయతీ రాజ్ మునిసిపాలిటి వారిచే అవగాహన కార్యక్రమం

**15వ తేదీ:** వ్యర్థాలను తగ్గించడం, పారిశుధ్య శాఖ వారిచే కార్యక్రమం




**18వ తేదీ:** వ్యర్థాలతో పర్యావరణ అనుకూల ఎరువులు, మొక్కల పెరుగుదల, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం

**19వ తేదీ:** చెట్ల పెంపకం, భౌగోళిక, సాంప్రదాయ పరిశీలన పై సమీప గ్రామాల సందర్శన.